18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 23 నవంబర్ 2024 | పేజీలు 10

## అంచనాల కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్



**గూడూరు, మేజర్‌న్యూస్:**

అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఎంపికవడం పట్ల నియోజకవర్గంలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. శనివారం జరిగిన ఎంపికల్లో ఎమ్మెల్యేని కమిటీ సభ్యత్వం వరించింది. దీనిపై నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియచేస్తున్నారు. అంచనాల కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకి, నా తోటి శాసన సభ్యులకు ఎంఎల్‌ఏ కృతజ్ఞతలు తెలిపారు.

# సార్ రారు.. వైద్యం చేయరు..

- తడలో పడకేసిన పశువైద్యం
- తెరుచుకోని పశువైద్యశాల.. పత్తా లేని డాక్టర్లు
- వైద్యులు ఉండరు.. సేవలు అందవు పాడిరైతులకు ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న ఉన్నత అధికారులు

**తడ, మేజర్‌న్యూస్:** తడ పశువైద్య శాఖలో కుర్చీ వెక్కిరిస్తున్నది. దీంతో పట్టణంలో పశు వైద్యం అందని ద్రాక్షలా మారింది. తడ మండల కేంద్రంలోని శుక్రవారం పశువైద్య శాల 11గంటలు దాటినా తాళాలు తెరుచుకోలేదు. దీంతో పశవులకు వైద్యం కోసం వచ్చిన రైతులు వైద్యశాల వద్ద వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. పశువుల దవాఖాన ఎప్పుడు తేర్చుకుంటాదో ఎప్పుడు మూసిపోతారో డాక్టర్‌లు సమయపాలన పాటించకుండా ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పాడిరైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ పశువైద్యశాలకు ఎప్పుడు చూసినా తాళం వేసి ఉంటుంది. ఈ పశు వైద్య శాలలో ఒక డాక్టర్, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి రైతులు తీసుకొని వచ్చిన పశువులకు సకాలంలో వైద్యం చేసి అదుకోవాలి. కానీ ఇక్కడ మాత్రం ఎప్పుడు చూసినా దవాఖానాకు తాళం వేసి ఉంటుందని రైతులు దిగులు చెందుతున్నారు. పశువులకు ఏదైన రోగం వచ్చి ఇక్కడికి తీసుకోనివస్తే ఇక్కడ మాత్రం వైద్యం అందక అందని ద్రాక్షగానే మిగులుతుందని బాధలు ఎవ్వరికి చెప్పు కోవలో అర్ధంకావడం లేదంటున్నారు. మండలంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయంతో పాటు పశువుల పోషణతో ఉపాధిని పొందుతు

మిగతా 2లో




# మిచాంగ్ నిధులను మింగేశారా..?

**పనులు చేయకనే రూ.50 లక్షల వరకు నిధులు గుటకాయ స్వాహా..?**

**అధికారులకూ వాటా..? ఆలస్యంగా వెలుగులోకి**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వం విడుదలచేసే ప్రతిపైసాకు అధికారులు జవాబు దారీగా ఉండాలి. వాటిని ప్రజల అవసరార్థం, ప్రజా శ్రేయస్సు కోసం అత్యంత పకడ్బందీగా ఖర్చు పెట్టాలి. అలా ఖర్చు చేయకుండా వచ్చిన డబ్బులు వచ్చినట్లు లెక్కలేసుకుని జేబులో వేసుకోకూడదు. మిచాంగ్ తుఫాన్ అత్యవసర పనుల నిమిత్తం చిట్టమూరు మండలంలోని పలు ఇరిగేషన్ పనులకు మంజూరు చేసిన ప్రభుత్వ నిధులను అధికారులు, నాయకులు ఒక్కటై వాటాలేసుకుని మింగేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్ష, రెండు లక్షలు కాదు ఏకంగా 50లక్షలకు పైగా నిధులను పనులు చేయకుండానే చేసినట్లు, తూతూ మంత్రంగా పనులు చేపట్టి బోగస్ పత్రాలు, ఎంబుక్‌లు సృష్టించి అధికారం, అధికారుల అండదండలతో సొమ్ములను బొక్కేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వరద కష్టాలు, నష్టాలకు గాను మండలానికి

మిగతా 2లో

## శ్రీకాళహస్తి సన్నిధి వీధిలో ఆక్రమణలు తొలగింపు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టీ.బాపిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధి జలవినాయక గుడి జంక్షన్ వద్ద నుండి లోబావి వరకు రోడ్డుకి ఇరువైపులా అక్రమంగా వేసుకున్న రేకులు షెడ్లను, అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ పోలీసులు, శ్రీకాళ హస్తి పట్టణం మునిసిపల్ సిబ్బంది, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి సమావేశాలు సంతృప్తిని.. స్ఫూర్తిని ఇచ్చాయి

**అసెంబ్లీలో గట్టిగా చిత్తూరు ప్రజల గళం వినిపించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**మొదటిసారి అయినా.. అనర్గళంగా ప్రజా సమస్యల ప్రస్తావన**

**గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలు**

**నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కోసం సీఎంకు వినతులు**



5లో



5లో

## అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంకు అంతిమ గడియలు దగ్గరపడ్డాయి

నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలం వెంకట సాయి కళ్యాణ మండపంలో శుక్రవారం పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ అధ్యక్షతన సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుమాజీ ఎమ్మెల్యే, భూమా కరుణాకర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి,మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, ముఖ్య అతిథులుగా హాజరాయ్యారు.

# సార్ రారు..వైద్యం చేయరు..

(మొదటిపేజీ తరువాయి)

జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వానికి పశుపోషణపై ముందు చూపులేక పోవడంతో గ్రామాలలో రోజు రోజు కు పాడి పరిశ్రమ తగ్గి పోతుందని చెప్పవచ్చు. ఒక వైపు వర్ష కాలంలో పశువులు అంటు రోగాలతో మృత్యువాత పడుతుంటే దానికి తోడు పశు వైద్యశాలలో డాక్టర్లు లేకుండా పోతున్నారని దీంతో రైతులకు న్యాయం జరగుతాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలో వైద్యులు ఉండాల్సిందిపోయి డాక్టర్లు లేక పశువైద్యశాలకు తాళం వేసి కాలం వెళ్ళ దిస్తున్నారని చేపవచ్చు. వారు కూడా ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్ళతారో తెలియకుండా ఉందని, దీంతో పశవులకు రోగం వస్తే సరైన సమయంలో వైద్యం అందక చనిపోత్నున్నారని రైతులు దిగులుపడుతున్నారు. దీంతో ఉన్నత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని పశువైద్యులు ఉండేటట్టు చూడలని ప్రజల ఆరోపిస్తున్నారు.

## పరమహంస యోగానంద విద్యాలయంలో వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక పరమహంస యోగానంద విద్యాలయ నందు వార్షిక క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వైస్ ఎంపీపీ ఎన్.ఉదయ్‌కుమార్, గుంజార్లపల్లి సర్పంచ్ ఇ.విజయరామి రెడ్డి, నాయకులు మంజునాథ్ రెడ్డి, మునగౌడు, విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ పాల్గొన్నారు.



ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడల యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యత గుర్తిస్తూ క్రీడల్లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆకాంక్షించారు. క్రీడలకు చదువుకు సమ ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప సి.బి.ఎస్.ఇ పాఠశాల ఇది అని అతిథులు కొనియాడారు. జాతీయ స్థాయి క్రీడలకు సహితం ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు ఎన్నిక కావాలని దేశానికి గొప్ప పేరు తీసుకొచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలైన దివ్యాంగులను ఆదుకోండి

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్‌న్యూస్:** బ్రతకడానికి ఏ దారి లేక ఆర్థికంగా బలహీన వర్గాలుగా కాలం వెల్లదీస్తున్న దివ్యాంగులను ఆదుకోవాలని తిరుపతికి చెందిన శ్రీ కనకదుర్గ దివ్యంగా సొసైటీ అధ్యక్షుడు జి.సురేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో సొసైటీకి చెందిన సభ్యులతో కలిసిన ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రకాల దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన సంస్థ శ్రీ కనకదుర్గ దివ్యాంగ సొసైటీ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ దివ్యాంగులకు కల్పించే సౌకర్యాలు ఆమలులో ఆ ఫలితాలను పొందలేని దివ్యాంగులకు తమ సొసైటీ అన్ని విధాలుగా సహకరించి ప్రభుత్వ ఫలాలు చేరే విధంగా కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులు కల్పించే బ్యాక్ లాగ్ గత వైసిపి ప్రభుత్వం అందించలేక పోయింది. కనీసం ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా స్పందించి, బ్యాక్లాగ్ ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం దివ్యాంగులకు 6000 పెన్షన్ అందించడం సంతోషంగా ఉంది. అయితే ఇదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 60 మంది వరకు పెన్షన్ అందుకోలేక పోతున్నారు. కావున వారికి కూడా ప్రభుత్వం పెన్షన్ అందజేయాలని తెలిపారు. అలాంటి వారికి సహకారం అందించడానికి జిల్లా కలెక్టర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు చరణ్ కుమార్,కార్యదర్శి కోదండ, సంయుక్త కార్యదర్శిలు జి.రెడ్డి విశ్వనాథ్,పి.శరత్ బాబు,కోశాధికారి దేవరాజులు పాల్గొన్నారు.



## కొత్తపేటలో ఉత్సాహంగా టీడీపీ సభ్యత్వ నమోదు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం కొత్తపేట టీడీపి నాయకులు అప్పు ముఖేష్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగింది. వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తకు, వారి కుటుంబానికి భరోసా లభిస్తుందని తెలిపారు. గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా, ప్రస్తుతం రూ.5లక్షలకు పెంచారని, అలాగే ఎవరైనా మరణిస్తే తక్షణ సహా యం కింద రూ.10వేలు అందిస్తారన్నారు. మన పార్టీ–మన సభ్యత్వం అనేలా అందరూ విజయవంతం చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు తీసుకున్న వారు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ.5లక్షల బీమా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, క్లస్టర్ ఇంఛార్జి సత్యేంద్ర శేఖర్, యువనాయకులు అప్పు ముఖేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న రెవిన్యూ అధికారులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం టికేఎం.పేట రెవిన్యూ గ్రామములోని ప్రభుత్వ భూమి సర్వే నెం:70 దేవరగుట్ట ఆక్రమణలు తొలగించడమైనది ఈ స్థలంలో బోర్డు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ నాగరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సదరుభూమిని ఎవరైనా మరలా ఆక్రమించ్చినయాడలా చట్టరీత్యా శిక్షార్హులు అని బోర్డు ఏర్పాటు చేయడమైనది.



# మిచాంగ్ నిధులను మింగేశారా..?

(మొదటిపేజీ తరువాయి)

రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిసింది.అయితే వాటిలో కొన్ని పనులు గత ప్రభుత్వ హయాంలో వైకాపా నాయకులు ఆధ్వర్యంలో చేపట్టగా నామినేషన్ పద్ధతిలో చేపట్టాల్సిన పనులు ఆలస్యం కాగా వైసీపీ అధికారం కోల్పోగానే తెలుగుదేశం పార్టీ నాయకులకు వరాలుగా మారాయి. తెదేపా అధికారంలోకి రాగానే కోటి రూపాయలకుపైగా పనులకు నామినేషన్ పద్ధతి ద్వారా ఆయా పంచాయతీల పరిధిలో ఇరిగేషన్ పనులు చేపట్టినట్లు తెలిసింది. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కొందరు అధికారులకు పర్సంటేజీలు అప్పజెప్పి పనులు దక్కించుకుని చేయకనే చేసినట్లు స్వాహా చేశారన్న విమర్శలు వచ్చాయి. మండలంలోని చిల్లమూరు పంచాయతీ పరిధిలో 15 లక్షల పనులు చేయకనే అన్ని పార్టీల నాయకులు ఒకటై తెలుగుదేశంపార్టీ మండలస్థాయి నాయకుడొకరి ప్రమేయంతో అధికారులకు ఇంత, నాయకులకు ఒకింతన్న చందాగా వాటాలు వేసుకుని పంచేసుకున్నట్లు కూడా ఆరోపణలు వెలువైత్తాయి. ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో పనుల అవసరమైన కొన్ని పంచాయితీలలో కూడా తూతూ మంత్రంగా పనులు చేపట్టి నిధులు ఆరగించి నట్లు కూడా విమర్శలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ పరిధిలో పనుల అవినీతి, అక్రమాలు, అధికారుల పనితీరుపై పలువురు అందించిన సమాచారం మేరకు త్వరలో సమగ్ర కథనం.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా సురేంద్ర బాబు ఎన్నిక

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, అగరంపల్లిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బి.సురేంద్ర బాబు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికై విజయవాడలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, గత 15 సంవత్సరము లుగా ఉపాధ్యాయుని గా తన వంతు కృషి చేసి విద్యార్థులకు ఎనలేని సేవలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ని అందజేశారని ఆయన తెలిపారు. తనతో పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సురేంద్ర బాబును అభినందించారు. సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకు మరింత బాధ్యతగా ఉపాధ్యాయ వృత్తిలో పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతగా ఉండి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయిలో ఉండేలా వారిని తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.చంద్రశేఖర్ నాయుడు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బి.సురేంద్రబాబును ఎం. సోమశేఖర్ నాయుడు, ఎస్. మహమ్మద్ హసీమ, టి.శాంత దేవి, టి.విజయలక్ష్మి, పి.గీత, ఏ.వాణి, ఆర్.మాధవరెడ్డి, సి.రాజీవ్ గాంధీ, సి.నరేష్ బాబులు అభినందించి పాల్గొన్నారు.

# మహిళలు వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి :వీసీ

### గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ ప్రతి మహిళ తీసుకోవాలి : డాక్టర్ పద్మజ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో మహిళలు వ్యక్తిగత ఆరోగ్యంపై పూర్తి అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు పిలుపునిచ్చారు. శ్రీవెంకటేశ్వర విద్యాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో "మహిళల హక్కులు ఆరోగ్యం, పరిశుభ్రత" అంశంపై శుక్రవారం శ్రీనివాస ఆడిటోరియంలో వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి అధ్యక్షత సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విసి అప్పారావు విచ్చేసి సదస్సును ప్రారంభించి మహిళ ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థినులు వారి వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రత, హక్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.పద్మజ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా 14-45 సంవత్సరాల వయస్సు గల మహిళలందరికీ హెచ్‌పి వి వ్యాక్సిన్ అవసరమని, ఈ వ్యాక్సిన్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే హాస్టల్‌లో ఉండే మహిళలలకు ఉండే సాధారణ ఆరోగ్య సమస్యలపై, రుతుక్రమం లోపాలు, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, థైరాయిడ్ రుగ్మతలు, ఋతు నొప్పి వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఆహారం, పోషకాహారం, శారీరక కార్యకలాపాలకు సంబంధించిన క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. అదేవిధంగా బహిష్టు రోజుల్లో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది, ఇలాంటి సమయంలో మానసిక పరిస్థితులను అంచనా వేసి అధికమించా లన్నారు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లను ఎలా వస్తాయి, వాటిని ఎలా నయం చేయాలని, తక్కువ మందులతో ఎలా పరిష్కరించాలి అనేది ఆమె వివరించారు. డాక్టర్ మంజుల స్త్రీ జననేంద్రియ సమస్యల గురించి విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సలహాలను అందించారు. మరో అతిథి చర్మవ్యాధుల నిపుణులు డా. బి.మంజుల మాట్లాడుతూ మెలస్మా, గజ్జి, సాధారణ ఫంగల్ ఇన్ఫెక్షన్లు వంటివి ఎలా వస్తాయి, ఇలాంటి చర్మ రోగాలపై సమగ్ర సమాచారాన్ని విద్యార్థినులకు అందించారు. జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో మహిళల హక్కులను, పోక్స్ చట్టం, భద్రత చట్టం స్వీయ-రక్షణ వ్యూహాలపై వివరాలు అందించారు. విద్యాలయలలో, వివిధ సంస్థలలో మహిళలు, విద్యార్థినులు ఎవరైనా స్వీయ-రక్షణ వ్యూహాలతో ఆత్మవిశ్వాసంతో ఉత్సాహంగా సురక్షితంగా ఉండాలని లక్ష్మీ ప్రోత్సహించారు. కార్యక్రమ నిర్వాహకురాలు ఎస్వీయు హెల్త్ సెంటర్ డాక్టర్ అలేఖ్య ఈ అవగాహన కార్యక్రమంలో ముందుగా ప్రశ్నావళిని పంపిణీ చేసి, విద్యార్థినులు యొక్క ఆరోగ్య సమస్యలను స్వీకరించి సదస్సులో డాక్టర్ల చేత పరిష్కారాలను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ గట్టు రంజిత్, డాక్టర్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.





# వ్యాపారస్తులు సకాలంలో పన్నులు చెల్లించాలి : సర్కిల్ కమర్షియల్ టాక్స్ అధికారిణి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ వ్యాపారస్తులు పన్నులు చెల్లింపుదారులకు వ్యాపారస్థులకు వస్తు సేవలు పన్ను జీఎస్టీ గురించి మరింత అవగాహన కల్పించేందుకు శ్రీకాళహస్తి సర్కిల్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ పి.పద్మావతి శుక్రవారం శ్రీకాళహస్తి ఎంజీఎం హోటల్‌లో ట్రేడ్ మీట్ నిర్వహించి ఇటీవలి జీఎస్టీ నోటిఫికేషన్‌లను వివరించారు. ప్రభుత్వం నుండి సర్క్యులర్లు, వ్యాపారులు జీఎస్టీ రిటర్న్‌లను సకాలంలో దాఖలు చేయాలని. పన్నులు చెల్లించాలని సూచించారు. ప్రతి వ్యాపారి తమ విక్రయానికి సంబంధించిన ఇన్‌వాయిస్ బిల్లును తప్పనిసరిగా జారీ చేయాలని ఆయన అన్నారు. 5 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారులు ఇప్పుడు తప్పనిసరిగా ఈ-చలాన్ ఇవ్వాలని చెప్పారు. చాలా మంది వ్యాపారులు ఇవే బిల్లులు జారీ చేస్తూ బి2బి. బి2ఇ పన్ను చెల్లింపుదారులతో ఇ-ఇన్‌వాయిస్‌లతో అనుసంధానం చేయకుండా లావాదేవీలు జరుపుతున్నట్లు సెంట్రల్ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసి గుర్తించిందని ఆయన చెప్పారు. ట్రేడ్‌మీట్ జీఎస్టిఓ జి.ధనుంజయ. జిఎస్టి ఓ 3 ఇన్స్పెక్టర్. సి.అరుణ్ కుమార్. జూ ఇన్స్పెక్టర్ వ్యాపారులకు. టాక్స్ కన్సల్టెంట్లు, ఆడిటర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు కూడా పాల్గొన్నారు.



## ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చేయద్దు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను, బిల్లుల వసూలు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని యాకసిరి, గునపాడు, ఈశ్వరవాక గ్రామ సచివాలయాలను సందర్శించి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. స్వర్ణ పంచాయితీలలో ఇంటి పన్నులు, అసెస్మెంట్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్, ఎన్పీసీఐ అనుసంధానం కాని లబ్ధిదారులకు ఖాతాల ఆవశ్యకతను గూర్చి పోస్టుమాస్టర్లు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామాలలో పరిశుభ్రత, మంచినీటి సరఫరా, ఇంటి పన్నుల బిల్లులపై సమీక్షించారు. గ్రామాలలో రోజువారి కార్యక్రమాలలో అలసత్వం లేకుండా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు రమేష్ పాల్గొన్నారు.





## డైట్‌లో జాతీయ బల్ రంగ్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థలో జాతీయ బల్ రంన్ పండుగ సందర్భంగా ఈనెల 25 ,26, కళాశాలలో వివిధ జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు జరుగుతుందని డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒక టీంకు 16 మంది సంగీత వాయిద్య కారులతో కలిసి పాల్గొనవ చ్చు. గత సంవత్సరం గెలిచినవారు అనర్హులు, తప్పేట, గుళ్ళు, కర్రసాము, చెంచుల వేట, థింసా, జాలరి, బంజారా, జానపద నృత్య కళాకారులు పాల్గొనవచ్చు సంప్రదించాలన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మనిషికి కావలసిన ప్రాణవాయువు పచ్చదనం నుంచి ఉద్భవిస్తుందని తద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటారని టీటీడీ ఫార్మాస్టిక్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకుని రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జె పి ఉన్నత పాఠశాల సొరకాయల పాలెం ప్రాంగణంలో ఔషధ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, కోఆర్డినేటర్ సతీష్ కుమార్, శివగామి, చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఔషధ మొక్కలను నాటారు.



## యువతిని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి రిమాండ్

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయ చిన్నగనపల్లి గ్రామపంచాయతీ రామనాథపురం గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఎస్టీ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆ అమ్మాయిని శారీరకంగా వాడుకొని మోసం చేసి ఆమెకు తెలియకుండా మరొక అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయి నన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరికంగా వాడుకొని మరొక అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని వి.కోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పలమనేరు డీఎస్పీ డి.ప్రభాకర్ రెడ్డి, వి.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న రెడ్డి, సిబ్బంది కేసు నమోదు చేసి విచారించి ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు.



## పీహెచ్‌సీ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగింపు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రాంగణంలో అక్కడక్కడ గడ్డి, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి, దోమలు వ్యాప్తి అధికంగా ఉండేవి. అలాగే పాములు చేరుతుండేవి. వీటిని తొలగించాలని ఆరోగ్యకేంద్రానికి వస్తున్న రోగులు అనునిత్యం గుర్తుచేస్తుండేవారు.ఐతే ఎట్టకేలకు గ్రామపంచాయతీ సహాకారంతో, జేసిబితో ఆసుపత్రి ఆవరణంలో గల పిచ్చిమొక్కలను, గడ్డిని తొలగించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడురోజులు జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, రమణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని గూడూరు తహసీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 23, 24 తేదీల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులును, ఫామ్ 6, 7, 8లలో దరఖాస్తు చేసుకునందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశామని తెలపారు. జనవరి నాటికి 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## నేటిలోపు టెన్త్ విద్యార్థుల ఫీజులు వివరాలు పంపాలి

### పాఠశాలల యాజమాన్యాలకు డీఈఓఆదేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2025 మార్చిలో నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈనెల 26వ వరకు గడువు ఉన్నప్పటికీ ఇంతవరకు విద్యార్థుల ఫీజులు చెల్లింపు, వివరాలు ఇవ్వలేదని, శనివారం సాయంత్రం లోపు ఫీజు చెల్లింపు, వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని పాఠశాలల యాజమాన్యాలను డీఈఓ కేవిఎన్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో 14916 విద్యార్థులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు 10708 విద్యార్థిని విద్యార్థులు ఫీజు చెల్లింపులు చేపట్టారన్నారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజు చెల్లింపు వివరాలు ఇవ్వనివారు అందజేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్ష సంచాల కులు ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న 49పాఠశాలలు ఉన్నాయన్నారు. సకాలంలో ఫీజులు చెల్లించని సంబంధిత యాజమాన్యాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు.



## అగరంపల్లి చెరువు ఆక్రమణలు తొలగించాలి

### అగరంపల్లి గ్రామస్తులు వినతి

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, అగరంపల్లి చెరువు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ కాణిపాకం చెరువు సాగునీటి సహకార సంఘం చైర్మన్ చరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. చరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాణిపాకం గ్రామపంచాయతీ పరిధిలో 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించగా ఐరాల మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీకి అప్పజెప్పడం జరిగింది. అయితే కొంతమంది కబ్జాదారులు తమ భూమి అనుకుని ఉన్న భూమిని యదేచ్ఛగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కలెక్టర కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్‌కు అలాగే జిల్లా పంచాయతీ అధికారికి కూడా వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ తహశీల్దార్ మహేష్‌కు వెంటనే ఆక్రమణల తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ మహేష్ కుమార్ తన సిబ్బందితో కాణిపాకం పంచాయితీ స్థలానికి వెళ్లి సర్వేనిర్వహించి ఆక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం గ్రామస్తులు ప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పట్టాభి రెడ్డి, జయచంద్రారెడ్డి ఎల్.గోపీనాథ్, సురేష్ రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తకు ఆర్థిక సాయం

### సూర్య కథనానికి స్పందన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కెవిబి.పేట ఇందిరా కాలనీకి చెందిన దామోదరం ఆటో నడుపుతున్నాడు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు నేటి దినపత్రిక సూర్యలో కథనం ప్రచురితం కావడంతో దీనికి స్పందించి ఆ గ్రామానికి చెందిన వ్యక్తి ఆర్థిక సాయం అందించారు. దామోదరం తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న అతనికి ఆ గ్రామానికి చెందిన అన్నా రెడ్డి రమేష్ రెడ్డి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్లువాడండి.. అంటురోగాలు నివారించండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మరుగుదొడ్లు వాడండి,అంటురోగాలు నివారించండని జిల్లా ఆర్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ శాంత అన్నారు. మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం అవగాహనకు సంబంధించిన పోస్టర్స్‌ను ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి లత, స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ సుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెలుగు సీసీలు బాలునాయక్, కొండారెడ్డి ఉపాధిహామీ ఏపీవో మురుగేషన్, మండలప్రజాపరిషత్ పరిపాలన అధికారి భాస్కర్, సిబ్బంది రాజశేఖర్ గజేంద్ర, నాగరాజు, హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలను ఆపి తమకు న్యాయం చేయండి

### టౌన్ ప్లానింగ్ అధికారులకు బాధితుడి విన్నపం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శ్రీనివాసపురం పంచాయతీలోని 20 అడుగుల రోడ్డులో కనీసం పార్కింగ్‌కు కూడా స్థలం వదలకుండా ఆక్రమించి అక్రమంగా కడుతున్న కట్టడాలను ఆపుదల చేసి తమకు న్యాయం చేయాలని శ్రీనివాసపురం పంచాయతీకి చెందిన పవన్ కుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో విజయ్‌తో కలిసి పవన్ మాట్లాడుతూ ఒక పేదవాడు ప్రభుత్వ స్థలంలో చిన్న గుడిసె వేసుకుంటేనే సంబంధిత అధికారులు వచ్చి తక్షణం కూల్చేస్తారు. అలాగే ఒక ఆటో వాడు ఒక ట్రాక్టర్ డ్రైవర్ సిగ్నల్ జంప్ చేస్తే వెంటనే జరిమానా వేసి చలానా వాళ్ళ ఇంటికి పంపిస్తారు. మద్యం షాపులో మద్యంకొనుక్కుని ఎక్కడో ఒకచోట కూర్చుని తాగుతుంటే, పోలీసులు వారిని పట్టుకుని అరెస్టు చేస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష వేస్తున్నారు. కానీ తిరుపతి రూరల్ మండలంలో యదేచ్ఛగాఅక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. తమ పంచాయతీ పరిధిలో శంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి అనే బిల్డర్లు జిప్లస్ త్రీపర్మిషన్ తీసుకుని ఐదు ఫ్లోర్లు నిర్మిస్తున్నారన్నారు. ఐదుఫ్లోర్ల భవననిర్మాణ విషయంపై తాము ఏడాది నుండి పోరాటం చేస్తున్నా మన్నారు. గత ప్రభుత్వంలో నాయకుల అండచూసుకుని యదేచ్ఛగా నిర్మాణం కొనసాగించారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది కదా అని పంచాయతీ ద్వారా నోటీసులు ఇవ్వాలని వెళితే తమను బెదిరిస్తు న్నారని వాపోయారు. బిల్డర్ తాలూకు అడ్వకేట్ కూడా తాను తప్పు చేస్తూ మాపైనే ఎదురు కేసులు పెడతామని బహిరంగంగా బెదిరించడం బాధాకరమ న్నారు. బిల్డర్లు అందరూ ఒక్కోలక్ష వేసుకుంటే నువ్వు ఏమైపోతావోనని పరోక్షంగా చంపుతామని హెచ్చరిస్తున్నారు. నువ్వు ఎవరికి కంప్లైంట్ చేసినా ఉపయోగం లేదని, వారికి లక్ష రూపాయలు ఇచ్చామంటే మా నిర్మాణం మేము చేసుకుంటామని బాహాటంగా చెబుతున్నారని మండిపడ్డారు. కావున సంబంధిత అధికారులు ఈ అక్రమ కట్టడాలను వెంటనే ఆపి, ప్రజలకు న్యాయం చేయాలని బాధితుడు వేడుకున్నారు.



**CHANGE OF NAME**
I, Karimella Rameeza, (Old Name) W/O Kareemulla Rasool Saheb R/o, 19-3-2/G3/7E, Kanika Sidhaya Colony, DR Ambedhkar Law College, Tirupati DT AP. Have Changed My Name and Sur Name As **KAREEMULLA RAMEEZABI** (New Name), W/O KAREEMULLA RASOOL SAHEB



# శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి యాత్ర' బృందం

## - ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస



**తడ (శ్రీసిటీ), మేజర్‌న్యూస్:** జాగృతి యాత్రా బృందానికి చెందిన 530 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబై కి చెందిన జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీని సందర్శించిన బృందంలో అమెరికా, యూరోప్ కు చెందిన 13 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తాము రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో పరస్పర చర్చా కార్యక్రమంలో జాగృతి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, శ్రీసిటీని ప్రపంచ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్న సమయంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను వివరించారు. శ్రీసిటీ ప్రత్యేకతల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ ఆశయానికి ఊతమిస్తూ, భారీ ఉద్యోగాల కల్పనతో అత్యంత అనుకూల వ్యాపార నగరాల్లో ఒకటిగా రూపుదిద్దుకున్న శ్రీసిటీ, ప్రస్తుతం 30 దేశాలకు చెందిన 220 పైగా కంపెనీలకు నిలయంగా మారిందన్నారు. ప్రధాని 'వికసిత భారత్' దార్శనికత మేరకు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' చొరవకు ప్రతిబింబంగా ఇది నిలుస్తుందన్నారు. 65 వేల మంది ఉద్యోగులు (వారిలో సగానికి పైగా మహిళలు), ట్రిపుల్ ఐటీ, క్రియా విశ్వవిద్యాలయం వంటి సంస్థలతో, పరిశ్రమకు విద్యను అనుసంధానం చేసి సరికొత్త పారిశ్రామిక నగరానికి చిహ్నంగా మారిందన్నారు. ఇక్కడి అత్యాధునిక మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వసతులు, నైపుణ్యాభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు శ్రీసిటీని, స్థిరమైన వృద్ధి, సామాజిక ఆర్థిక పురోగతికి ఒక నమూనాగా మార్చిందని పేర్కొన్నారు. ఏసీల తయారీకి సంబంధించి శ్రీసిటీ ప్రత్యేకతను ప్రస్తావిస్తూ, ప్రముఖ ఏసీ తయారీ పరిశ్రమలు, అనుబంధ సంస్థల ఏర్పాటుతో దేశంలోని సగానికిపైగా ఎయిర్ కండిషనర్‌ల ఉత్పత్తికి, దేశంలోని 80 శాతం ఏసీ ఎగుమతులకు శ్రీసిటీ సామర్థ్యం కలిగివుందన్నారు. జాగృతి యాత్ర వరుసగా ఏడవ సారి సందర్శనకు రావడం తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామన్న ఆయన, ఈ యాత్ర వారి జీవితాల్లో ఆశించిన మార్పును తీసుకువస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆశించిన మంచి భవిష్యత్తు పొందాలంటూ యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు డైకిన్, హావెల్స్, ఈ-ప్యాక్, బాల్ కార్పొరేషన్, థెర్మాక్స్, మెక్ విన్, జడ్ టి టి, ఎంఎండి, ఏఎల్ఎఫ్ ఇండియా, బెర్జిన్ పైప్స్, ఆర్ ఎస్ బి ట్రాన్స్మిషన్స్, బ్రేక్స్ ఇండియా పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, ఉత్పత్తి సామర్థ్యం అద్భుతమంటూ ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. పెట్టుబడి మరియు ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు అపార అవకాశాలు కలిగి వున్న సంపూర్ణ వ్యాపార నగరానికి శ్రీసిటీ ఒక చక్కటి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. 2016లో వచ్చిన తొలి బృందం మొదలు, నేడు సందర్శనకు వచ్చిన సభ్యులందరిలో శ్రీసిటీ చెరగని ముద్ర వేసిందని వ్యాఖ్యానించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్ ఐ డి బి ఐ) సహకారంతో మొదలైన జాగృతి యాత్ర, పారిశ్రామికవేత్తలను పెంపొందించే ఒక మార్గదర్శక ఉద్యమంగా మారింది. టైర్ 2, టైర్ 3 ప్రాంతాలకు చెందిన యువతను లక్ష్యంగా ఎంచుకుని, బలమైన వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థ నిర్మాణంలో భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఈ యాత్ర తగు పరిష్కారాలను అందిస్తోంది. 2008లో ప్రారంభమై, ఇప్పటివరకు 8,000 మంది యువ భారతీయులను ఇది ప్రభావితం చేసిందని తెలిపారు.



# తిరుమలలో టీటీడీ ఈఓ విస్తృత తనిఖీలు

## - మూడు నెలల్లో డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త తొలగింపు
## - టీటీడీ ఈవో జె.శ్యామలరావు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని పలు ప్రాంతాల్లో టీటీడీ ఈవో జె.శ్యామలరావు అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా గోగర్భం



జలాశయం సమీపంలోని కాకులమాను దిబ్బ వద్ద ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు. అక్కడ దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో 30 సంవత్సరాల నుంచి పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించేందుకు అని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పేరుకుపోయిన చెత్త వల్ల దుర్వాసన రాకుండా చర్యలు చేపట్టామని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను తరలించేందుకు తిరుపతి మున్సిపాలిటీ అధికారులతో చర్చించామని, మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికే డంపింగ్ యార్డును సందర్శించినట్లు తెలిపారు. మూడు, నాలుగు నెలల్లో చెత్తను మొత్తం తొలగిస్తామన్నారు. భవిష్యత్తులో వచ్చే చెత్తను శాస్త్రీయంగా డంపు చేసే విధానం అమలు చేస్తామన్నారు. తడి చెత్త కూడా వేల టన్నులు ఉందని, ఐఓసీఎల్ బయో గ్యాస్ ప్లాంటు అందుబాటులోకి వస్తే తడి చెత్త తగ్గుతుందన్నారు. ఇప్పటికే తడి చెత్త ద్వారా 20వేల టన్నుల కంపోస్టు తయారు చేశామన్నారు. ఈ తనిఖీల్లో టీటీడీ సిఈ సత్యనారాయణ, ఈ ఈ సుధాకర్ ,ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, శ్రీనివాస్, డిప్యూటీ ఈఓ ఆశాజ్యోతి, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అగరంపల్లి చెరువు ఆక్రమణదారులపై చర్యలు చేపట్టండి

## - కాణిపాకం చెరువు సాగునీటి సహకార సంఘం చైర్మన్ చరణ్ కుమార్ రెడ్డి

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** అగరం పల్లి చెరువు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ కాణిపాకం చెరువు సాగునీటి సహకార సంఘం చైర్మన్ చరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాణిపాకం గ్రామ పంచాయతీ పరిధిలో 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించగా మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీకి అప్పజెప్పడం జరిగింది.అయితే కొంతమంది కబ్జాదారులు తమ భూమి అనుకుని ఉన్న భూమిని యదేచ్ఛగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కలెక్టర కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ కు అలాగే జిల్లా పంచాయతీ అధికారికి కూడా వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ ఐరాల మండల తహాశీల్దార్ మహేష్‌కు వెంటనే ఆక్రమణల తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తహాశీల్దార్ తన సిబ్బందితో కాణిపాకం పంచాయితీ స్థలానికి వెళ్లి సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆయకట్టు దారులు ప్రసాద్ రెడ్డి వేణు గోపాల్ రెడ్డి పట్టాభి రెడ్డి విశ్వనాథ్ రెడ్డి సురేంద్ర రెడ్డి రాజేంద్రారెడ్డి జయచంద్రారెడ్డి మాజీ సర్పంచ్ ఎల్ గోపీనాథ్ గ్రామస్తులు సురేష్ రెడ్డి పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడల శాఖ ద్వారా నిధులు సాధిస్తాం: వీసీ అప్పారావు

## - తిరుపతిని క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతాం : రిజిస్టర్ భూపతి నాయుడు
## - అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలలో విజేతగా సికాం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఖేలో ఇండియాకి నిధులను రాష్ట్ర క్రీడ యువజన మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా సాధిస్తామని, దీనికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, క్రీడల వసతి కోసం యూనివర్సిటీ సహాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు తెలిపారు. తిరుపతిని క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతామని రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు తెలిపారు. యూనివర్సిటీలో అంతర్ కళాశాలల పురుషుల క్రికెట్ టోర్నమెంట్ వర్సిటీ వ్యాయామ, విద్యా శాఖ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 18 నుంచి 23 వరకు నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 30 జట్లు పేర్లు ఇవ్వగా 26 జట్లు పాల్గొన్నాయి. శుక్రవారం తారకరామా స్టేడియంలో ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి వాళ్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విసి అప్పారావు మాట్లాడుతూ వర్సిటీకి దాదాపు 40 కోట్ల ఖేలో ఇండియా నిధులు సాధించేందుకు రాష్ట్ర క్రీడా యువజన మంత్రిత్వ శాఖ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లు వెన్ను దన్నుగా ఉన్నాయనీ, అదేవిధంగా ప్రభుత్వం కూడా క్రీడాకారుల వసతి కోసం వర్సిటీ సహాయం కోరారని అన్నారు. అదేవిధంగా సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ని వచ్చే విద్యా సంవత్సరంలో ఇక్కడ నిర్వహించేందుకు భారతీయ విశ్వవిద్యాలయాల సంఘానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. రిజిస్టర్ భూపతి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతిని క్రీడలకు కేంద్రంగా మార్చేందుకు దాదాపు భవిష్యత్తులో దాదాపు 300 కోట్ల రూపాయలు వెచ్చించనుందన్నారు. టోర్నీలలో విజేతలగా నిలిచిన వారికి ఉచితంగా చదువులు అందించాలని కళాశాలల యాజమాన్యాలను కోరారు.

**విజేతగా తిరుపతి సికాం కళాశాల.....**

అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంటులో విజేతగా తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల నిలిచింది. రన్నర్ గా కలికిరి సికాం డిగ్రీ కళాశాల నిలిచింది. విజేతలకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు విచ్చేసి విజేత జట్టుకు మెడల్స్, సర్టిఫికెట్, ట్రోఫీ ని, రన్నర్ జట్టుకు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మెడల్స్, సర్టిఫికెట్, ట్రోఫీ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య శివశంకర్ రెడ్డి, వర్సిటీ ఈసీ మెంబర్ సీకాం కళాశాలల డైరెక్టర్ డా.సురేందర్ రెడ్డి, కల్చరల్ కోఆర్డినేటర్ డా.పత్తిపాటి వివేక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ, అకడమిక్ కన్సల్టెంట్లు డా. స్వరాజ్యలక్ష్మి, డా.గట్టు రంజిత్, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు, వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- అనంతపురం రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.విశ్వనాథ్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, మార్చినాటికి పూర్తిస్థాయిలో పన్నులు, బకాయిలు వసూలు చేపట్టేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అనంతపురం, రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.విశ్వనాథ్ నగర పాలక అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్లు, రెవిన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. షాపింగ్ కాంప్లెక్సులు, విద్యాసంస్థలు, లాడ్జిలు, కళ్యాణ మండపాలు, ప్రభుత్వ భవనాలకు సంబంధించిన పన్నులను వసూలు చేయాలన్నారు. దీర్ఘకాలికంగా, పెద్దమొత్తంలో పన్ను బకాయిలు ఉన్నవారికి రెడ్ నోటీసు జారీ చేయాలని, ఖాళీ స్థలాలు, నీటి పన్నులు వసూళ్లు చేయాలన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి రానున్న 120 రోజులు ఎంతో కీలకమని, ఇందుకోసం ప్రత్యేకంగా లక్ష్యాలను నిర్దేశించుకుని బృందాలుగా పనిచేయాలన్నారు. ఉదయం నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి పన్నుల వసూళ్లు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహ ప్రసాద్ పన్నుల వసూళ్లపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీడియో సమావేశంలోని అంశాలపై రెవెన్యూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. వార్డు స్థాయిలో పన్నుల వసూళ్లు పక్కాగా చేపట్టాలన్నారు. రోజువారి, వారాంతపు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఉమామహేశ్వర రెడ్డి, ఆర్ఐలు, డీడీలు, ఎఈలు పాల్గొన్నారు.

# మొదటి సమావేశాలు సంతృప్తిని.. స్ఫూర్తిని ఇచ్చాయి

- అసెంబ్లీలో గట్టిగా చిత్తూరు ప్రజల గళం వినిపించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- మొదటిసారి అయినా.. అనర్గళంగా ప్రజా సమస్యల ప్రస్తావన
- గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలు
- నియోజకవర్గ అభివృద్ధికి అంశాలవారీగా నిధులు కోసం సీఎంకు వినతులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మొదటిసారి అసెంబ్లీకి వెళ్లినా.. ఎలాంటి బెరుకు లేకుండా ప్రజా సమస్యలను సూటిగా.. స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శభాష్ అంటూ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్నారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్. సార్వత్రిక ఎన్నికల తర్వాత మొదటిసారి జరిగిన పూర్తి స్థాయి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. నియోజకవర్గ ప్రజల తరపున తన గళాన్ని గట్టిగా వినిపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం శాసనసభ వేదికగా చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరపున మాట్లాడారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీలో అవకాశం వచ్చిన ప్రతిసారి నియోజకవర్గ అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని స్పష్టంగా.. అంశాల వారీగా మాట్లాడారు. అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్ళేందుకు వీలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, సంబంధిత మంత్రులను ప్రత్యేకంగా కలవడం, వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా నిధులు మంజూరుకు ప్రయత్నాలు చేశారు. ఎమ్మెల్యే ప్రయత్నాల ఫలితంగా.. చిత్తూరులో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు, ప్రజల ఆకాంక్షలు నెరవేరే దిశగా అడుగులు పడ్డాయి. ప్రధానంగా చిత్తూరు యువత చిరకాల కోరిక అయిన యూనివర్సిటీ ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని ఉన్నత విద్యాశాఖను సీఎం ఆదేశించడం గొప్ప ముందడుగు. ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించిన అన్ని అంశాలపై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం శుభ పరిణామం. ప్రధానంగా గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన అడవిపల్లి రిజర్వాయర్ పైప్ లైన్‌లో ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కింది. చిత్తూరు నగరానికి 0.785 టీఎంసీల నీటిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే కృషి ఫలితంగా చిత్తూరులో నిరుద్యోగ అభ్యర్థులకు ప్రభుత్వం ద్వారా ఉచిత డీఎస్సీ కేంద్రం ఏర్పాటైంది. గుడిపాలలో పీహెచ్ సి నీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్ గ్రేడ్ చేయడం, చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి ఆధునిక అంబులెన్సులు కేటాయించాలని, అడివిపల్లి రిజర్వాయర్ పైప్‌లైన్ కోసం అదనంగా మరో రూ. 70 కోట్లు కేటాయించాలని, చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధికి రూ.350 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలని, చిత్తూరు నగరపాలక సంస్థ స్థాయిని పెంచాలని కోరుతూ సీఎంకు వినతి పత్రాలు ఇచ్చారు. ఎమ్మెల్యేగా మొదటిసారి శాసనసభ సమావేశాల్లో పాల్గొనడం, సభా వేదికగా చిత్తూరు ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఐదేళ్లు చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకోవడం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తానన్నారు.

# తిరుమల పీఏసీ-౩లో కేంద్రీయ లాకర్ కేటాయింపు కౌంటర్ ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-3లో కేంద్రీయ లాకర్ కేటాయింపు కౌంటర్ ను టీటీడీ ఈవో జె.శ్యామలరావు అడిషనల్ ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. పీఏసీ-3లో లాకర్ కేటాయింపునకు మూడు కౌంటర్ లను ఏర్పాటు చేశారు. భక్తులు గందరగోళానికి గురికాకుండా ఇకపై ఒకే చోట లాకర్లను కేటాయిస్తారు. ఇక్కడ భక్తుల కోసం 1420 లాకర్లు అందుబాటులో ఉంటాయి. గదులు దొరకని భక్తులు అసౌకర్యం కలగకుండా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

**పీఏసీ-5, అన్న ప్రసాద కేంద్రలో ఈఓ తనిఖీలు**

తిరుమలలో నిర్మాణంలో ఉన్న పీఏసీ-5 భవనాన్ని ఈవో పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ భవనంలో భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రానికి చేరుకుని డోనార్ సెల్ ను పరిశీలించారు. భక్తులు విరాళం ఇచ్చేందుకు నూతనంగా ప్రారంభించిన కియోస్క్ మిషన్ తనిఖీ చేసి అధికారులకు పలు



సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్యనారాయణ, ఈ ఈ వేణుగోపాల్, డి ఈ చంద్ర శేఖర్ అన్నదానం అధికారులు రాజేంద్ర, శాస్త్రి,డిప్యూటీ ఈఓ ఆశాజ్యోతి, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి పీఠంలో కాలభైరవ నవరాత్రులు ఉత్సవాలు

**- ఘనంగా అమ్మవారికి శ్రీ స్వర్ణకరణ భైరవ హోమం**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో శుక్రవారం శ్రీ శక్తి పీఠంలో కాలభైరవ నవరాత్రులు ఎనిమిదవ రోజున, శ్రీ కాలభైరవ స్వామి వారికి కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం 11,116 గారెలతో శ్రీ స్వర్ణాకర్షణ భైరవ హోమము నిర్వహించారు. పరమపూజ్య శ్రీ స్వామివారి పూజ్యశ్రీ మాతాజీ దర్శనాలు మంత్రోపదేశాలతో భక్తులను అనుగ్రహించారు, పూజ్య శ్రీ మాతాజీ కరకములముచే భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు. శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవస్వామి వారికి పసుపు కొమ్ములతో అలంకరణ గావించి, దర్బార్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్వహణ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంకు అంతిమ గడియలు దగ్గరపడ్డాయి : భూమన



**పలమనేరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలం వెంకట సాయి కళ్యాణ మండపంలో శుక్రవారం పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ అధ్యక్షతన సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుమాజీ ఎమ్మెల్యే, భూమా కరుణాకర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి,మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తనను ఓడించడానికి అంగ బలం ఆర్థిక బలంతో సర్వశక్తులు ఒడ్డారని అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన తనపై తప్పుడు ప్రచారాలతో ప్రజలను నమ్మించి అబద్ధాలతో అధికారం చేపట్టారని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో రాజకీ యాలు చేసే భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వంలో తమ పార్టీ బలోపేతమై జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురుతుందన్న బలమైన నమ్మకం తనకుందన్నారు. మోసంతో వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగే పరిస్థితి లేదని 2027లో జరిగే జమిలి ఎన్నికలతో మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో పోలీసులు వైసీపీ కార్యకర్తలు నాయకుల మీద తప్పుడు కేసులు పెట్టడానికి పరిమితమవడంతో నేరగాళ్లు బరితెగించి ప్రజల మాన ప్రాణాలను తీస్తున్నారని విమర్శించారు. ఆడబిడ్డలకు అండగా ఉంటామని నమ్మబలికిన పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చాక ఎన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా నోరు మెదపడం లేదన్నారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ... అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంకు అంతిమ గడియలు దగ్గరపడ్డాయన్నారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప మాట్లాడుతూ... చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బలమైన నాయకత్వం ఉందని రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్న భూమన సారథ్యంలో కార్యకర్తలు, నాయకులకు మంచి జరుగుతుందని తాను విశ్వసిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ కృష్ణమూర్తి, గణేష్ యాదవ్, కన్వీనర్ బాలాజీ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు రఘునాథ్, రాజారెడ్డి, జడ్పీటిసి మల్లికా రంగనాథం, మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి మండి సుధా, టౌన్ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ, కౌన్సిలర్లు కోదండ రామయ్య, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, క్యూ డి ఎస్ రాజేష్, రహీమ్ ఖాన్, ఫయాజ్, హైదర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చాన్మా కమల్,మోహన్ రెడ్డి, పార్వతి చంద్ర, గిరి రాజారెడ్డి,కేశవులు, యువరాజ్, షణ్ముగం, ప్రహ్లాద, నరేష్,చెంగారెడ్డి, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, లతో పాటు పలమనేరు నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సర్వసభ్య సమావేశం విజయవంతం చేశారు.

## సంస్కృతి విశ్వవిద్యాలయంలో డ్రగ్స్ కలకలం !

**- యూనివర్సిటీలో గోప్యంగా విద్యార్థులు డ్రగ్స్ వినియోగం**
**- డ్రక్స్ వినియోగంపై యూనివర్సిటీ యాజమాన్యం విచారణ**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సనాతన ధర్మాన్ని సమాజానికి అందించాల్సిన అత్యున్నత విద్యాసంస్థ అయినా జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో డ్రగ్స్ కలకలం చోటు చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. యూనివర్సిటీలో విద్యార్థులు కొందరు గోప్యంగా డ్రగ్స్ వినియోగం విషయం తెలియడంతో యూనివర్సిటీ యాజమాన్యమే పోలీసులకు ఫిర్యాదు చేయకుండా విచారిస్తున్నట్లు తెలిసింది. విషయం బయటపడడంతో యూనివర్సిటీకి మీడియా చేరుకుని అక్కడ డ్రగ్స్ కలకలంపై వాకప్ చేపట్టారు. గత ఆరు నెలలుగా యూనివర్సిటీలో డ్రగ్స్ తీసుకుంటున్నారని నిజం కాదని రిజిస్టర్ రమశ్రీ మీడియాకు తెలియజేశారు. ఒడిస్సా నుంచి వచ్చిన శతపతి అనే విద్యార్థి 20 గంజాయి పేకెట్స్ తీసు కొచ్చినట్లు తెలిసిందన్నారు. సంస్కృత విశ్వవిద్యాలయంలోని గరుడచల హాస్టల్ లోని ఆంజనేయులు విద్యార్థికి 7 ప్యాకెట్లు ఇచ్చినట్లు వెల్లడించారు. హాస్టల్లో వార్డనుల తనిఖీల నేపథ్యంలో 109 గదిలోని విద్యార్థులు గంజా యి సేవించినట్లు వచ్చిందని తెలిపారు. దీనిపై యాంటీ డ్రగ్స్ కమిటీచే విచారణ చేపడతామని తెలియజేశారు. విచారణలో డ్రగ్స్ వినియోగం నిర్ధారణ అయితే సంబంధిత విద్యార్థులను కళాశాల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. సంస్కృత విశ్వవిద్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం వల్లే పలువురు విద్యార్థులు డ్రగ్స్ బానిసలుగా మారారని విద్యార్థి సంఘాలు ఆరోపణలు చేశారు. జరిగిన సంఘటనపై యూనివర్సిటీ అధికారులతో నిజ నిర్ధారణ కమిటీ వేసి విచారణ చేపడతామని రిజిస్ట్రార్ తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



**కుప్పం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి త్రో బాల్ క్రీడా పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక నిమిత్తం రామచంద్రాపురం మండలం నెత్త కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పోటీలల్లో టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏ. పద్మశ్రీ, డి. భువనేశ్ లు అండర్14 విభాగంలో త్రో బాల్ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఏ. పద్మశ్రీ, డి. భువనేశ్ లను ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## బ్యాడ్మింటన్ పోటీలలో బృందావన్ విద్యార్థి ప్రతిభ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురం నందు నవంబర్ 17 వ తేది నుంచి నవంబర్ 21 తేది వరకు జరిగిన 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2024 -25 అండర్ 19 బాలుర బ్యాట్మింటన్ పోటీలలో చిత్తూరు నగరం స్థానిక సంతపేటలో గల బృందావన్ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి టి.ప్రనవ్ సాయి రాజస్థాన్ కు చెందిన 12 వ తరగతి ఆటగాడితో తలపడి తృతీయ బహుమతి గా కాంస్య పథకాన్ని సాధించడం జరిగినదని బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి తెలిపారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ, అధ్యాపక బృందం అభినందించారు.

## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో బత్తిన మధుబాబు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్య క్షులు బత్తెన మధుబాబు పెళ్లిరోజు సంద ర్భంగా శుక్రవారం శ్రీ జ్ఞాన ప్రసు న్నాంబిక సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. ఆయనకు జనసేన యువ నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనం తరం వేద పండితులు ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. అనంతరం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాలిగోపురం నందు కార్తీకమాస అన్నదాన కార్యక్రమం 2000 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నిత్యం అన్నదాత ప్రపూర్ణుడైనటువంటి మధుబాబు డొక్కా సీతమ్మ వారసుడిగా నిలిచి నిత్యం అన్నదానాలు ప్రసాదాలు వితరణలో చేయడం ఆనందకరంగా ఉందని అన్నారు. ఆయనకి వారి కుటుంబ సభ్యులకి శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. వీర మహిళలు. బిజెపి నాయకులు చందు. సాగి సతీష్. అయ్యప్ప. హరి. సాయి. మధు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్లం పరుశురామేశ్వరాలయం స్వామి సేవలో శ్రీకాంత్ సిండే



**ఏర్పేడు మేజర్‌న్యూస్:** పరశురామేశ్వర స్వామి దేవస్థానం గుడిమల్లం దేవస్థానంనకు మహారాష్ట్ర సీఎం ఏకనాథ్ శ్యాం బాజీ షిండే కుమారుడు శ్రీకాంత్ సిండే గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేశారు.

## కిశోర బాలికల్లో మానసిక ఒత్తిడిని తగ్గించాలి : ఐసిడిఎస్ పిడి హైమావతి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కిశోర బాలికలు శారీరకంగా మానసికంగా సమస్యలు ఎదుర్కొంటారని, సరైన అవగాహన అవసరమని ఐసిడిఎస్‌పిడి హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని డిఆర్‌డిఏ సమావేశపు మందిరంలో కిశోరి వికాసం జిల్లా స్థాయి కార్యక్రమం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఓ లు, సూపర్ వైజర్లు, తదితరులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంఅండ్‌హెచ్ఓ ప్రభావతీదేవి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్, ఉమెన్ సేఫ్టీ ఎస్ఐ నాగ సౌజన్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి మాట్లాడుతూ 11- 18 సం.ల వయసు మధ్యలో ఉన్న కిశోర బాలికలకు శారీరకంగా మార్పులు సంభవిస్తాయని, ఋతుక్రమం ప్రారంభం కావడం, శారీరకంగా వచ్చే మార్పులుపై అవగాహన లేకపోవడంతో మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుందన్నారు. బాలికలు సమస్యలను తల్లిదండ్రులకు వ్యక్తపరచడానికి సంకోచిస్తారన్నారు. కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికలకు శారీరకంగా సంభవించే మార్పులు, సమాజంలో మెలగాల్సిన తీరుతెన్నులను అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యంగా పౌష్టికాహారం, సమతుల ఆహారం ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సిబ్బంది మండల పరిధిలో గల అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు లకు శిక్షణ అందించి మండలాలలో గల కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ కిశోర బాలికలకు ఆరోగ్య సంరక్షణ చాలా అవసరమని, భవిష్యత్ తరాలకు జన్మనిచ్చే తల్లిగా ఆరోగ్యం కాపాడుకోవడం అవసరమన్నారు. మన దేశంలో పౌష్టికాహార లోపంతో దాదాపు 50 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. పౌష్టికాహారం తీసుకోవలసిన ఆవశ్యకతను వివరించి రక్తహీనత నుండి కాపాడాలన్నారు. ఋతుక్రమం సమయంలో తీసుకోవలసిన వ్యక్తిగత శుభ్రతపై తల్లి లేక ఉపాధ్యాయురాలు అవగాహన కల్పించాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి మాట్లాడుతూ బాలికలకు విద్యను అందించడం ద్వారా వారు భవిష్యత్తులో సమాజం లో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. విద్య ద్వారా బాహ్య ప్రపంచం అర్థమవుతుందని, దీని కారణంగా బాల్య వివాహాల నుండి రక్షించవచ్చన్నారు. నైపుణ్యంతో కూడిన విద్యను అందించడంతో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ప్రభుత్వం అందించే నైపుణ్య శిక్షణా కార్యక్రమాలకు బాలికలు హాజరయ్యేలా చూడాలన్నారు. మహిళా పిఎస్ ఎస్ఐ మాట్లాడుతూ ఆకతాయిల వేదింపులు ఇతర వేదింపులు ఎదుర్కొంటున్న వారికి ఉమెన్ సేఫ్టీ యాప్ ద్వారా పోలీస్ శాఖ ద్వారా రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కూడా డయల్ చేయవచ్చన్నారు. ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసినట్లయితే దగ్గరలోని పోలీస్ స్టేషన్ నుండి రక్షణ, హాస్పిటల్ నుండి అత్యవసర వైద్య సేవలు పొందవచ్చన్నారు. బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిడిపిఓలు, విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐదుగురుతో టీడీపీ పట్టణ కమిటీ ఏర్పాటు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తన నివాసంలో శుక్రవారం రోజున సమావేశం కావడం జరిగింది ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి పట్టణంలో పార్టీ బలోపేతం కోసం అలాగే పట్టణ అభివృద్ధి కోసం ఐదుగురుతో పట్టణ నూతన కమిటీని ఆయన ఏర్పాటు చేయడం జరిగింది వారిలో కౌన్సిలర్ రామకృష్ణంరాజు మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ మున్సిపల్ మాజీ



ఫ్లోర్ లీడర్ దేశాధి ప్రకాష్ టిడిపి సీనియర్ నాయకులు సివి రెడ్డి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ను కార్యకర్తల అభిప్రాయాలు మేరకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు కూడా జరుగుతాయని ఆయన సూచించారు పార్టీ నేతలు కార్యకర్తలు అంతా ఈ కమిటీ ఆధ్వర్యంలో పనిచేయాలని సూచించడం జరిగింది. ఎంపికైన ఐదుగురు పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకొని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి విజయం అందించాలని కోరారు. ఈ కమిటీలో కూడా అన్ని వర్గాలకు న్యాయం చేశామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి ,వెంకట ముని ,పోలీస్ గిరి ,సుబ్రమణ్యం రాజుతదితరులు పాల్గొన్నారు.

## నగరంలో చెత్త కుప్పలు కనిపిస్తే కఠిన చర్యలు : కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో రోడ్ల పక్కన, వీధుల్లో ఎక్కడైనా చెత్త కుప్పలు కనిపిస్తే సంబంధిత సిబ్బందిపైన, చెత్త వేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను హెచ్చరించారు. నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది విధులపై శుక్రవారం సాయంత్రం కచ్చపి ఆడిటోరియం లో శానిటరీ అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. ఆయా వార్డుల్లో వార్డుల్లో మెస్త్రీలు, శానిటరీ సెక్రటరీలు ఏ మేరకు పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం సరిగా లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఏ వార్డులో అయినా, వీధిలో అయినా రోడ్లపైన చెత్త కుప్పలు కనిపించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చిరించారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టేందుకు ఐదు వార్డులకు ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమిస్తున్నామని అన్నారు. ఇంటింటికి చెత్త సేకరణకు ప్రతి వాహనం నిర్దిష్ట సమయంలో వెళ్లేలా చూడాలని అన్నారు. నగరంలో ఉత్పత్తి అయిన చెత్త మొత్తం తూకివాకంకు తరలించి నిర్వహణ చేయాలని అన్నారు. ప్రతి వాహనం ఏ వార్డుల్లో వెళుతుంది, వాహనంతో ఎవరు వెళుతున్నారని స్పష్టమైన షెడ్యూల్ ను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం హాజరు నమోదు అయిన వెంటనే ప్రధాన వీధులను శుభ్రం చేస్తూ, చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. అటు తరువాత వీధుల్లో ఇంటింటి చెత్త సేకరణ చేయాలని అన్నారు. సేకరించిన చెత్తను నేరుగా చెత్త సేకరణ కేంద్రానికి తరలించాలని, అక్కడ నుండి తూకివాకం లోని చెత్త నిర్వహణ కేంద్రానికి తరలించాలని అన్నారు. నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్త పూర్తిగా నిర్వహణ కేంద్రానికి



తరలించడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయని, పునరావృతం ఐతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు ట్రాక్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరంలో సి.సి. కెమెరా లు ఏర్పాటు చేయనున్నామని, ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, శానిటరీ సెక్రటరీ లు, మేస్త్రి లు పాల్గొన్నారు.

### రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేసే శ్రీవాణి టికెట్ల సంఖ్య పెంపు

**తిరుమల, మేజర్ న్యూస్:** రేణిగుంట విమానాశ్రయంలో ప్రతిరోజూ జారీ చేస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల సంఖ్యను టీటీడీ 100 నుండి 200 కు పెంచింది. ఈ మేరకు విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో భక్తులు టికెట్లను బుక్ చేసుకోవచ్చు. బోర్డింగ్ పాస్ ద్వారా తిరుపతి ఎయిర్‌పోర్ట్ కౌంటర్‌లో మాత్రమే ఈ ఆఫ్‌లైన్ టికెట్లు జారీ చేస్తారు. అలాగే తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం వెనుక వైపు ఉన్న శ్రీవాణి టికెట్ కౌంటర్ లో ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్న టికెట్ల సంఖ్యను 900 నుండి 800 కు తగ్గించడం జరిగింది. మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఈ టికెట్లను జారీ చేస్తారు. కాగా ఈ విధానం రేపటి నుండి అమలులోకి రానుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించవలసిందిగా కోరడమైనది.

# రోటరీచే గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రెండవ పట్టణంలోని ఇందిరా నగర్ చవటపాళెం గిరిజన కాలనీలో రోటరీ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర డ్రైవింగ్ స్కూల్ వాసు సహకారంతో పేద గిరిజనులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీకంటి రామ్మోహనరావు,కార్యదర్శి చోళవరం గిరిబాబు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు మాట్లాడుతూ పేద ప్రజలకు రోటరీ వెస్ట్ క్లబ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అందుకు మా క్లబ్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు, చలిగాలు ఎక్కువగా ఉన్నందున,150 మంది పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రొటేరియన్లు దువ్వూరు రవీంద్రారెడ్డి, డివి బాలసుబ్రమణ్యం, ధనుంజయ రెడ్డి, సనత్ రెడ్డి, బలరామిరెడ్డి,పర్చూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో తెలుగు తమ్ముళ్లు

**- టిడిపి సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వివిఎం థామస్ పిలుపు మేరకు మండలంలో పాత గంట గ్రామంలో శుక్రవారం టిడిపి సభ్యత నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు జరిగింది. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, చంగల్రాయిరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు రేణుకమ్మ, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు ఆనంద రెడ్డి, షణ్ముఖ రెడ్డి, ధర్మారెడ్డి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర త్రోబాల్ పోటీలకు చిన్నేపల్లి విద్యార్థి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్నేపల్లి జడ్పీ హైస్కూల్ ఉర్దూ విద్యార్థి మహమ్మద్ సయిద్ రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ తెలిపారు. రామచంద్రాపురం మండలం, నెత్తకుప్పం పాఠశాలలో జరిగిన అండర్ 14 స్థాయి త్రోబాల్ క్రీడలో మండలంలోని చిన్నేపల్లి పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మహమ్మద్ సయిద్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన .తెలిపారు.ఈనెల 28న పూతలపట్టు జడ్పీ పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి త్రో బాయ్ త్రోబల్ పోటీలలో మహమ్మద్ సయ్యద్ పాల్గొంటున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం భాస్కర్, ముక్తార్ అహ్మద్,ఫిజికల్ డైరెక్టర్ భవాని, ఉపాధ్యాయులు విద్యార్థిని సయ్యద్ నయీమ్ ను అభినందించారు.

# గ్రామాల్లో ఇన్‌లైన్ క్లోరినేషన్ ద్వారా నాణ్యమైన నీటి సరఫరా



**శాంతిపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దండికుప్పం గ్రామ పంచాయతీ చెందిన క్రిష్ణపల్లి గ్రామములో త్రాగునీటి సరఫరాకు సంభంధించిన ఇన్ లైన్ క్లోరినేషన్ పనులను ఎంపిడీవో పరిశీలించారు. మండలములోని అన్ని ఓహెచ్ఎస్ఆర్ మరియు డైరెక్ట్ పంపింగ్ తాగునీటి స్కీములకు సంభంధించి పరిశుభ్రమైన, నాణ్యమైన నీటిని సరఫరా చేసి, నీటి కాలుష్యమును అరికట్టి ఎటువంటి రోగాలు ప్రబలకుండా చేయుటకు మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి బోర్లకు ఇన్ లైన్ క్లోరినేషన్ యూనిట్లు అమర్చుటకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపిడీవో కుమార్ తెలిపారు. పనులు పూర్తి అయిన తరువాత ఇన్ లైన్ క్లోరినేషన్ యూనిట్లను ప్రజల భాగస్వామితో సక్రమముగా నిర్వహించాలని సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులను కోరినారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవినాయక్, సర్పంచ్ పుష్ప చక్రపాణి రెడ్డి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 17న సీనియర్ రీసెర్చ్ పోస్టులకు ఇంటర్వ్యూలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టులకు డిసెంబర్ 17వ తేదీన జరిగే ఇంటర్వ్యూలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీఎం ఉష కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.వాణి తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు డిసెంబర్ 4వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అప్లికేషన్ వివరాలు యూనివర్సిటీ వెబ్ సైట్ లో పొందగలరని తెలిపారు.

# శివయ్య సేవలో కేంద్ర సహాయ మంత్రి రక్షా నిఖిల్ గాడ్సే



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు యువజన వ్యవహారాలు క్రీడలు మంత్రిత్వ శాఖ కేంద్ర సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద రక్షా నిఖిల్ ఖడ్సేని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టీ బాపిరెడ్డి శేష వస్త్రం సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు చిత్రపటాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

# మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

**: విద్యార్థి సంఘాల నేతల డిమాండ్**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మృతి చెందిన హేమాద్రి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఎస్ వి ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ సైకాలజీ చదువుతున్న హేమాద్రి గురువారం స్నేహితులతో కలిసి రేణిగుంట మండలం మామండూరు వాటర్ పార్క్ కు వెళ్లారు. వాటర్ పార్కులోకి వెళ్లిన ఏడు మంది స్నేహితులను కాపాడే క్రమంలో హేమాద్రి నీట మునిగి మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు ఎస్వి ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి తక్షణమే సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు నేతలు మన్నం ప్రేమ్ కుమార్, సుధాకర్ మాదిగ, కొండ యుగంధర్, మాట్లాడుతూ టిటిడి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతి చెందాడని, కాలేజీలో విద్యార్థులను గేటు బయటకు వదిలేస్తున్నారన్నారు. హాస్టల్ లో విద్యార్థులు వార్డెన్ పట్టించుకోకపోవడం వల్లనే ఈ ఘటనలు జరుగుతున్నాయని, తక్షణమే ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో విద్యార్థి సంఘాలు నాయకులు మన్నం ప్రేమ్ కుమార్ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం, ఎం జె ఎస్ వ్యవస్థాపకుడు సుధాకర్ మాదిగ, భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపకుడు కొండ యుగంధర్, ఏపీ వీహెచ్‌ఎస్ సెక్రెటరీ ముని, నాయకుల సుకుమార్, హరినాథ్, బలరాం, విక్రమ్ యాదవ్, ప్రభు, వెంకటరమణ, సాయి, సంపత్, దినేష్ పాల్గొన్నారు.

# జీ తెలుగులో రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం

## - 24న (ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో సరికొత్త సినిమాతో రాబోతోంది. విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేస్తోంది. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో.




మారుతి నగర్ సుబ్రమణ్యం సినిమా మారుతి నగర్లో నివసించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. సుబ్రమణ్యం (రావు రమేష్) గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్ కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షలు జమయ్యాయి. ఆ డబ్బు ఎవరిది? సుబ్రమణ్యం తనకు వచ్చిన సమస్య నుంచి ఎలా బయటపడ్డాడు? అనేది తెలియాలంటే వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమా చూడాల్సిందే.

లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, ఇంద్రజ ప్రధానపాత్రల్లో నటించగా, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించారు. ప్రతి ఒక్కరి నటన ప్రేక్షకులను ఆకట్టుకోగా, భావోద్వేగం, హాస్యం మేళవింపుతో సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య సంయుక్తంగా నిర్మించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పక చూడండి. వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ మారుతీనగర్ సుబ్రమణ్యం, 24వతేదీన ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు.



# ఎరువుల అంగళ్లు తనిఖీ చేసిన ఏడీఏ

**- రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించక పోతే చర్యలు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎరువులు, పురుగు మందులు షాపులను స్పెషల్ స్క్వాడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలో డీలర్స్ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి కల్తీ పురుగు మందులు. ఎరువులు ఎట్టి పరిస్థితుల్లో రైతులకు విక్రయించరాదని తెలిపారు. డీలర్స్ ఎవరైనా నాసిరకం ఎరువులు. పురుగు మందులు విక్రయించిన యెడల షాపులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. రైతులకు ప్రభుత్వం ఆదేశించిన ధరలతో మాత్రమే విక్రయించాలన్నారుఈ దాడులలో సత్యవేడు ఏడిఏ సుబ్రహ్మణ్యం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు. ఎరువులు. పురుగు మందులు విక్రయించాలని కోరారు. లేనియెడల షాపులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తెలుగుదేశం కార్యకర్త మృతి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని వెంగళపల్లి గ్రామపంచాయతీ, గాజుల వారిపల్లికి చెందిన తెలుగు దేశం కార్యకర్త రవి అకాలమరణం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు.గత వారం లో రోడ్డు ప్రమాదం లో గాయపడిన రవి చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. ఇతడి మరణం వలన గ్రామం లో విషాదచాయలు అములుకున్నాయి.

# పేద కుటుంబాలకు పలసరుకులు, సంభావన పంపిణీ



వాకాడు, మేజర్ న్యూస్: శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తీక మాస పర్వదినాలను పుర స్కరించుకొని మండలం లోని కోడివాక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆర్థికంగా వెనుకబడిన రెండు కుటుంబాలకు సాలూరు రాజేశ్వర కోటేశ్వరరావు(కోటి),జ్యోతి దంపతుల ఆర్థిక సౌజన్యంతో 6500 రూపాయల విలువచేసే ఫల సరుకులు,ఫ్యాన్సీ సరుకులు, కూరగాయలు, సంభావనలను సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు,నరేష్ శర్మ, పవన్ కుమార్ శర్మలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ ప్రముఖ చలనచిత్ర సంగీత దర్శకులు కోటి, సతీమణి జ్యోతి దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఆలూరు రంగయ్య శర్మ, సుబ్బ లక్ష్మమ్మ,సరస్వతుల వెంకట సుబ్రహ్మణ్య శర్మ, రమ్య కృష్ణ రెండు కుటుంబాలకు సుమారుగా రూ. 6500ల విలువచేసే ఫల సరుకులు, కూరగాయలు, ఫ్యాన్సీ సరుకులు, సంభావనలను అందజేసినందుకు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దాతల దాతృత్వంతో మునముందు ఇటువంటి ధార్మిక,సేవా కార్యక్రమాలు మరెన్నో చేయదానికి సంస్థ, సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో జనమంచి పవన్ కుమార్ శర్మ,నాగ మౌనిక, అరసి నరేష్ శర్మ, ఆలూరు లక్ష్మీ నరసింహ శర్మ, గోపాలకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మీ భద్రతే మా లక్ష్యం : సిఐశ్రీనివాసులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో వివిధ ప్రాంతాలలో టూవీలర్లు దొంగతనాలకి గురవుతున్నాయని కంప్లైంట్స్ వస్తున్నాయి పట్టణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం సిఐ శ్రీనివాసులు తెలిపారు ఆయన మాట్లాడుతూ టూవీలర్లకు నెంబర్ ప్లేట్లుతప్పనిసరిగా ఉండాలన్నారుచలికాలం కావడంతో వాహనాలను ఇంటి బయట ఉంచేటప్పుడు ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజల భద్రతే మా లక్ష్యం అన్నారు.

# ఆకాశగంగా, పాపవినాశనం టీటీడీ ఈఓ, అదనపు ఈఓల సందర్శన



**తిరుమల, మేజర్‌న్యూస్:** పాపవినాశనం చేరుకున్న ఈఓ మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకొను గదులు, పార్కును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫారెస్టు అధికారులతో మాట్లాడి పార్కును అభివృద్ధి చేయాలని ఆదేశించారు. పాపవినాశనంలోని సూచీ బోర్డులను రీ పెయింటింగ్ చేయాలని సూచించారు. పాపవినాశనం టోల్ గేట్ వద్ద జారీ చేసే టోల్ రశీదులను తనిఖీ చేశారు. ఆకాశగంగ తీర్థాన్ని పరిశీలించి భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆకాశగంగ మెట్ల మార్గంలో భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా దుకాణాల ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో టీటీడీ సిఈ సత్యనారాయణ, ఈఈ సుధాకర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, శ్రీనివాస్, డిప్యూటీ ఈఓ ఆశాజ్యోతి, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యాసరాజ మఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈఓ

వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీ శతీర్థ స్వామీజీని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు దంపతులు శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామీజీ ఈఓ జే.శ్యామలరావు దంపతులకు ఆశీర్వచనం అందించారు. ఇటీవల భక్తులకు టీటీడీ అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని టీటీడీ ఈఓను స్వామీజీ అభినందించారు.



# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుపతి సిసిఎస్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు పర్యవేక్షణలో, తిరుపతి సిసిఎస్ డిఎస్పీ రమణ కుమార్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్లు జి.ప్రకాష్ కుమార్, చిన్న పెద్దయ్య, సబ్‌ఇన్స్పెక్టర్ శుభన్‌నాయక్, సిసిఎస్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి విచారించి, వారి యొక్క కదలికలపై నిఘా పెట్టి శుక్రవారం ఉదయం 10గంటలకు తిరుపతి పాత రేణిగుంట రోడ్డు, శ్రీసాయి నిర్మలా కళ్యాణ మండపం వద్ద అంతర్ రాష్ట్ర దొంగ గురువిళ్ల అప్పలనాయుడు అలియాస్ సాయి అలియాస్ నాయుడు తండ్రి గురువిళ్ల మల్లేశ్, సోమరాజుపల్లి, ప్రకాశం జిల్లాను అరెస్టు చేసి, అతని నుండి రూ.6లక్షలు నగదు, నేరం చేయడానికి ఉపయోగించిన స్క్రూ డ్రైవరును స్వాదినం చేసుకోవడం జరిగింది. ముద్దాయి అప్పలనాయుడు చెడు అలవాట్లుకు అలవాటు పడి, చదువు మానేసి తనకు 16సం.లు వయస్సు నుండి దొంగతనలు చేయడం మొదలుపెట్టాడు.

ఇలా దొంగతనలు చేస్తూ విలాసవంతమైన జీవితం స్టార్‌హోటేల్స్‌లో దిగి, విమాన ప్రయాణములు చేస్తాడు. ఇతనిపై చాలాసార్లు సింగరాయకొండ పోలీసు స్టేషన్ కేసులలో, ఒంగోలు టౌన్ మరియు తాలూకా పోలీసు స్టేషన్ కేసులలో, కందుకూరు పోలీసు స్టేషన్ కేసులలో, టంగుటూరు పోలీసు స్టేషన్ కేసులలో తెలంగాణ రాష్ట్రం ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ కేసులలో, విశాఖపట్నం సిటిలోని అరిలోవ, ముచ్చలవాణి పాలెం కాలనీ, గాజువాక, ద్వారకా పోలీసు స్టేషన్ కేసులలో జైల్‌కు వెళ్ళడం జరిగింది. ముద్దాయిపై వివిధ పోలీసు స్టేషన్ నందు మొత్తం 18 కేసులు ఉన్నాయి. ముద్దాయి దొంగతనలు చేయడానికి మధ్యాహ్నం సమయంలో అనగా సుమారు 12.30 గంటల నుండి 3.30 గంటల మధ్యలో అతని వద్ద ఉన్న డూప్లికేట్ కీ లేదా స్క్రూ డ్రైవర్‌ను ఉపయోగించి దొంగతనలు చేస్తాడు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్ జి.ప్రకాష్ కుమార్, సబ్- ఇన్స్పెక్టర్ శుభన్ నాయక్, క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు అయిన రవి కుమార్, మురళి, రమేశ్,గోపి కృష్ణ, వినాయక, రాజశేఖర్, కానిస్టేబుల్ అయిన నాగరాజు, మోహన్, ప్రసాద్ లను తిరుపతి జిల్లా ఎస్పి అభినందించి వారికి నగదు రివార్డులు ఇవ్వడము జరిగింది.




# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పెద్దకనపర్తి విద్యార్థులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పెద్దకనపర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు ఎన్.రాణి, కె.గురులోకేష్ అండర్-14 విభాగంలో విశేష ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. త్వరలో చిత్తూరులో జరుగనున్న పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయుడు చెంగ్రాయులు, ఉపాధ్యాయులు బాలాజీ, ఫౌజియా, గోపాల్. మోతీలాల్, సరిత, జరీనా, విజయశేఖర్, పాఠశాల కమిటీ అధ్యక్షులు పల్లమాల శ్రీనివాసులు, జై భీమ్ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకులు, శ్రీనివాస్ షప్పెర్డ్, నాగరాజు. పి.చలపతి అభినందించారు.



# కాణిపాకం వరసిద్ధునికి వేలం ద్వారా రూ.4.44 కోట్లు ఆదాయం

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఈరోజు నిర్వహించిన ఆన్లైన్ టెండర్లు, సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలంల ద్వారా 4,44,49, 759 కోట్లు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ తెలిపారు. వాహన పూజ సామాగ్రి విక్రయించుకొను లైసెన్స్ హక్కు (సంవత్సరం కాల పరిమితి) రూ.50,50,000లు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను లైసెన్స్ హక్కు (సంవత్సరం కాల పరిమితి) రూ.45,66,000లు, కోనేరు వద్ద నేతి దీపాలు విక్రయించుకొను లైసెన్సు హక్కు (సంవత్సరం కాలపరిమితి) రూ.67,00,999లు, వినాయక సదన్ హెూటల్ నిర్వహించుకుని లైసెన్స్ హక్కు (సంవత్సరం కాల పరిమితి) రూ.27,00,000లు, చెవి, ముక్కు పోగులు కుట్టు లైసెన్స్ హక్కు (సంవత్సరం కాలపరిమితి) రూ.6,50,000లు, మరగదాంబిక కళ్యాణ మండపం వద్ద బంకు (సంవత్సరం కాల పరిమితి) రూ.63,000లు, శివాలయం వద్ద బంకు నిర్వహించుకొను లైసెన్స్ హక్కు (సంవత్సరం కాలపరిమితి) రూ.6,30,900లు లైసెన్సులు ద్వారా మొత్తం రూ.2,03,60,899లు ఆదాయం వచ్చిందన్నారు.

అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ నందు 24 షాపులకు ఆన్లైన్ టెండర్లు, సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలములు నిర్వహించగా 2,40,88,860 కోట్లు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓపేర్కొన్నారు. ఈ వేలముల కార్యక్రమంలో దేవస్థానం ఈఓ పట్టెం గురుప్రసాద్, దేవాదాయశాఖ అధికారి జి.సుబ్రహ్మణ్యం నాయుడు ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, సూపర్డెంట్ కోదండపాణి, గుమస్తా హేమేశ్వర్ బాబు, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఉపాధి కూలీలు జాబ్ కార్డులో తమ తమ పేర్లను సవరించుకోండి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డుల పునః పరిశీలనకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభకు గ్రామ సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ డీఓ చంద్రమౌళి గ్రామసభలో కూలీల నుద్దేశించి మాట్లాడుతూ అందరూ జాబ్‌కార్డులు కలిగి ఉండాలని, ఇప్ప టికే జాబ్ కార్డు కలిగి ఉన్నవారు సదరు జాబ్ కార్డు నందు ఎవరయినా సభ్యులు మరణించి ఉంటే వారి పేర్లు తొలగించుకోవాలని, జాబ్ కార్డులు లేని వారికి క్రొత్తగా మంజూరు చేస్తామని తద్వారా ఆ కుటుంబము 100 రోజులు ఉపాధి పనులు, ఫారం పాండు, ఉద్యానవన పంటలు. వాటికి అర్హత కలిగి ఉంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓ పీఆర్‌డీ నాగరత్నమ్మ, ఏపీఓ జాహ్నవి, ఉపాధి హామీ సిబ్బంది, సచివాల సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం ఆముదాల పంచాయితీ జయలక్ష్మి పురం ఎస్టీ కాలనీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద ఎస్టి కాలనీ వాసులకు దుప్పట్ల ఇన్చార్జి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ సభ్యులు డాక్టర్ యుగంధర్ పొన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ఇంచార్జి సతీమణి స్రవంతి రెడ్డి, నియోజవర్గ యువజన కార్యదర్శి కోదండన్, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, వెంగళ్రాజు కుప్పం పంచాయితి ప్రెసిడెంటు జావేద్ ఆలి, మండల వైస్ ప్రెసిడెంటు రాఘవ. ఆముదాల పంచాయితి ప్రెసిడెంటు భక్తావలం, ఐటీ కో ఆర్డినేటర్ రూపేష్ రాజు, నియోజకవర్గం యువజన కార్యదర్శి అన్నామలై కార్వేటినగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రతతో వ్యాధులు దూరం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరం అవుతుంది ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. మండలం సంపూర్ణ పారిశుద్ధ్యంలో భాగంగా కొటార్వేడు గ్రామ పంచాయతీ నందు శానిటరీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టడమైనది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తాగునీటి ట్యాంకులను ప్రతి నెల 15 రోజులకు ఒకసారి త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసుకోవాలన్నారు, మురికి కాలువలు శుభ్రం చేసుకోవాలన్నారు, త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలి అన్నారు. పైపులైన్లు లీకేజీ ఉన్నట్లయితే వెంటనే పంచాయతీ కార్యదర్శులు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ల బలోపేతానికి నిధులు కేటాయించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బీసీ కార్పొరేషన్ల బలోపేతానికి నిధులను కేటాయించి వారికి అండగా నిలవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ కోరారు. కార్పొరేషన్లకు నిధులు కావాలని కోరుతూ శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సు సచివాలయంలోని ఆయన చాంబర్లో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలసి వినతి అందజేశారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బీసీ కార్పొరేషన్లకు నిధులు లేకుండా చేసి బీసీలను దగా చేశారని విమర్శించారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేషన్ లకు కుల కార్పొరేషన్ లకు నిధులు కేటాయించి బీసీలను అండగా నిలిచిందని తెలియజేశారు. బడ్జెట్లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయడం పట్ల, బడ్జెట్లో బీసీలకు అధిక నిధులు కేటాయించడం పట్ల బీసీ సంక్షేమానికి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



### పెంచనున్న కరెంట్ చార్జీలను
# వెంటనే ఉపసంహరించకపోతే ఉద్యమం తప్పదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు**



**పలమనేరు, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు నియోజకవర్గ సమావేశం పార్టీ ఇంచార్జ్ సి.చెన్నకేశవులు బుర్ర మంజునాథ్ బాబు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ... ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై అధిక భారాన్ని మోపడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికే అనేక పన్నుల రూపంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు అతలాకుతలానికి ఇబ్బందులు గురి అవుతున్న తరుణంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు. రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఒకపక్క పెరుగుతున్న సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు వాడుకున్న విద్యుత్ యూనిట్లకు కు వినియోగదారులు డబ్బులు చెల్లిస్తున్న ఎప్పుడు ఉపయోగించిన విద్యుత్కు సర్దుబాటు చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు చెల్లించమనడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు కరెంట్ చార్జీలో పెంచబోము ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేస్తాం సామాన్య మధ్యతరగతి ప్రజల పైన విద్యుత్ భారాన్ని మోపమని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే కరెంట్ చార్జీలు పెంచడం న్యాయమా ?ధర్మమా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు ? గతంలో కరెంట్ విద్యుత్ ఛార్జింగ్ పెంచడంతో పెద్ద ఎత్తున ఉద్యమం జరిగిందని అలాంటి ఉద్యమాలు రాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించి ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దామోదరం, పలమనేరు నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ సి.చెన్నకేశవులు,బుర్ర మంజునాథ బాబు, నాయకులు, గుర్రప్ప, రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణం పట్టదా...!

- **నాటి పాలకులు పునాదులేశారు నేటి పాలకులు మరిచారు**
- **భవన నిర్మాణం ఉసెత్తకపోవడంపైదళితులు ఆగ్రహం**
- **భవన నిర్మాణానికైదళిత నేతల నిరాహార దీక్ష**

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై దళిత సంఘాలు మండిపడుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సంఘ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2014 తెదేపా పాలనలో అంబేద్కర్ భవనానికి స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 28 సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఆగమేఘాలపై భవన నిర్మాణ పనులను ప్రారంభించింది. గుత్తేదారు పునాదులు వేశారు. పిల్లర్ల నిర్మాణం చేపట్టారు. ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయి. అనంతరం వైకాపా అధికారం కోల్పోయింది. తెదేపా అధికారంలోకివచ్చింది. భవన



నిర్మాణ పనులు మరల చక చక సాగుతాయని మండల దళిత ప్రజానికం ఆశపడింది. వారి ఆశలు ఆవిరయ్యాయి. అంబేద్కర్ భవన నిర్మాణ పనులు ఊసెత్తిన పాపాన పోలేదు. పాలకులు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. ఆరు సంవత్సరాలు ఏళ్లు గడిచిపోయాయి. కనీసం అంబేద్కర్ భవన నిర్మాణ పనులపై సమీక్షించిన పాలకుడే లేకపోయాడు. దీంతో అంబేద్కర్ భవన నిర్మాణం పునాదులకే పరిమితమయ్యింది. మరోపక్క భవనానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతోంది. ప్రతి మూడు నెలలకోసారి జరుగుతున్న ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో దళిత సంఘాల నేతలు ముక్తకంఠంతో భవన నిర్మాణం చేపట్టాలని పాలకులు అధికారుల దృష్టి తీసుకువచ్చిన పట్టించుకోలే నాధుడే దిక్కులేకపోయాడు. ఇది దళితులపై పాలకుల వివక్షకు పరాకాష్టని నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం..దళిత ఉద్ధారక పలుకులు పలికే నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణంపై ఎందుకు దృష్టి పెట్టలేదని వారు ప్రశ్నించారు. మండలంలో సుమారు 22 వేలకు పైగా దళిత ప్రజల ఓట్లు ఉన్నాయి. దళితుల ఐక్యతతో పాలకుల పతనానికి కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఓటుతో తగిన బుద్ధి చెప్పేందుకు దళితులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నేతలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో తొలగించిన పేర్లు తిరిగి నమోదు చేసుకోవచ్చు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రజలు ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు తొలగింప సవరణ కోసం దరఖాస్తులు సమర్పించుకోవచ్చునని తాసిల్దార్ నాగరాజు ఒక ప్రకటన తెలిపారు. ఓటర్ల జాబితా యొక్క ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 లో భాగంగా భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ఆదేశాల ఆదేశానుసారం మేరకు నేడు రేపు 23, 24 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్వహించబడును, అందరూ బూత్ లెవెల్ అధికారులు, ఎస్ ఎస్ ఆర్ 2025 ముసాయిద ఓటర్ల జాబి తో మరియు 6,7,8 తో వారి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండుదురు,

## 25 న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 25న జాబ్ మేళా నిర్వహించినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత 18 నుండి 35 సంవత్సరములు మధ్య వయస్సు కలిగి ఉండి, కనీస విద్యార్హత 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న వారు హాజరై ఉద్యోగ, ఉపాధి అవకాశమును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పనివేళల పెంపు నిర్ణయం సరికాదు : ఎస్‌టియు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**పాఠశాలల పనివేళల పెంపు సరైన నిర్ణయం కాదని ప్రభుత్వం ఉపసంహరించాలని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి అరగొండ హేమచంద్రారెడ్డి అన్నారు. నేడు కార్వేటినగరం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయ సమస్యలను సేకరిస్తూ సభ్యత్వ నమోదులో భాగంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల పని వేళల్లో మార్పు చేస్తూ సాయంత్రం ఐదు గంటల వరకు పొడిగించాలన్న నిర్ణయాన్ని సంఘ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చిత్తూరు జిల్లా ఆర్థిక కార్యదర్శి తన్నీరు. యువరాజు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ భాగం పాఠశాలలు గ్రామీణ ప్రాంతంలో ఉండడం వలన సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాల నిర్వహిస్తే గ్రామీణ ప్రాంత పిల్లలు ఇంటికి చేరే సరికి చీకటి పడుతుందని పిల్లల భద్రత గురించి ప్రభుత్వం ఆలోచించాలని, పనివేళలా పెంపు వలన ప్రభుత్వ పాఠశాల లోని బాలికలు డ్రాప్ అవుట్ అయ్యే అవకాశం ఉందనిఅన్నారు.



అలాగే పిల్లలు మానసికంగా సిద్ధంగా ఉండలేరని కావున ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. తదుపరి కార్వేటి నగరం మండల ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దాదాపుగా 25 మంది ఉపాధ్యాయులతో ఒకరోజులో ముగించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయుడికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : మాజీ ఎంపీ నెలవల



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని సీఎం చంద్రబాబు సారథ్యంలో సాహసోపేత నిర్ణయాలతో అసెంబ్లీ సమావేశాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేటలోని ఆయన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఏకచత్రాధిపత్యంతో అంధ్ర రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారన్నారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమాలకు బడ్జెట్లో బిల్లు ప్రవేశపెట్టి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలకు చెక్ పెడుతూ నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాయిబ్రాహ్మణులకు, బ్రాహ్మణులకు దేవాలయాల్లో స్థానం కల్పించడం జరిగిందన్నారు.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన నాయకుడు చంద్రబాబు అని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. తాజాగా మంత్రి వర్గంలో దీనిపై తీర్మానం చేయడం, మండలిలో బిల్లు ప్రవేశపెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు హైకోర్టు బెంచ్ ఏర్పాటు పై స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మూడు రాజధానులంటూ ప్రజల్ని మభ్యపెట్టారన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ప్రకటనలు తప్ప.. చేతల్లో చూపలేదన్నారు. అందుకే న్యాయవాదులతో పాటు రాయలసీమ ప్రజల్లో ఒకింత ఆగ్రహం ఉండేదన్నారు. ఎన్నికల ముందు 'ప్రజాగళం' సభలో చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారని. ఇచ్చిన హామీ మేరకు టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రాగానే కసరత్తు మొదలు పెట్టిందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు మొదలు పెట్టాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరలకు లేఖ రాసినందుకు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంత్రివర్గ సమావేశంలోనూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం లాగా మాటలతో మాయ చేయడం మాప్రభుత్వానికి రాదని.. సాధ్యమైనవి మాత్రమే చెబుతారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతానికి ఇక నుంచి అన్ని మంచి రోజులే ఉంటాయని అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం అందిస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పాలనతో ప్రజలకు భరోసా నింపుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని ఆయన అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారన్నారు. అలాంటి రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. డీఎస్సీ, లాండ్ టైటిలింగ్ రద్దు, నైపుణ్య శిక్షణ పెంచేందుకు సిల్క్‌సెంటర్లు, పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు.నాడు కట్టెల పొయ్యిలో వంట చేస్తూ మహిళలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న మహిళల బాధలను గుర్తించిన చంద్రబాబు నాయుడు దీపం పథకంతో 36 లక్షలు ఒకేసారి పంపిణీ చేసి మహిళ జీవితాల్లో వెలుగు నింపారని, నేడు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.ప్రభుత్వం అందించిన ఈ బృహోత్తర పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.పేదల ఆకలి తీర్చడానికి అని ఆయన అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. దీపం పథకంతో ప్రతి పేదోడి ఇంట్లో చంద్రబాబుతో దీపావళి వెలుగులు నిండాయని, కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలకు మరెన్నో కానుకలు అందనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకట సుబ్బయ్య యాదవ్, కోటేశ్వరరావు, మానమల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జార్జియా దేశంలోని తెలుగు విద్యార్థినులను కాపాడండి

**-ప్రభుత్వానికి ఆనంద్ రెడ్డి విజ్ఞప్తి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యను అభ్యసించాలని జార్జియా దేశం వెళ్లిన 60 మంది తెలుగు విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యం చేసిన మోసానికి నడిరోడ్డులో ఉన్నారని,తక్షణం వారిని కాపాడాలని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి వై.ఆనంద రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జార్జియా దేశంలో ఉన్నటువంటి ఇలియా యూనివర్సిటీలో 60 మంది తెలుగు విద్యార్థినిలు ఎంబిబిఎస్ చదువుతున్నారని అన్నారు. వీరందరూ హ్యాపీ లివింగ్ ప్రైవేట్ హాస్టల్ వారికి 8 నెలల ఫీజు లక్ష ఇరవై వేల రూపాయలు ముందుగానే కట్టి చేరడం జరిగిందన్నారు.అయితే రెండు నెలల తరువాత హాస్టల్ బిల్డింగ్ లీజు దారుడైన కుమ్రాన్ అనే వ్యక్తి మోసం చేసి వెళ్లిపోవడంతో,ఆ బిల్డింగ్ ఓనర్ 60 మంది విద్యార్థినిలను నిర్దాక్షిణ్యంగా నాలుగు డిగ్రీల టెంపరేచర్ ఉన్న వాతావరణంలో రాత్రిపూట బయటకు గెంటేయడం జరిగిందని, అందులో తమ కుమార్తె వై.జ్యోతిక శ్రీ ప్రియ కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.జరిగిన మోసాన్ని ఇండియన్ ఎంబసీ వారు కూడా ఈమెయిల్ ద్వారా విద్యార్థినిలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి పిల్లలు వారి స్నేహితుల రూములలో తలదాచుకుంటున్నారని, ఇంట్లో పెద్దవారికి తెలిస్తే ఏమంటారో ఏమో అని భయపడుతున్నారని అన్నారు. తెలుగువారు ప్రపంచ దేశాలలో ఎక్కడ ఇబ్బంది పడుతున్నా,వాళ్లకు ఏ కష్టం వచ్చినా తక్షణం స్పందించి వారికి సహాయం చేసే రాష్ట్ర ఐటీ,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి ఆడబిడ్డలకు న్యాయం చేయాలని చేతులెత్తి వేడుకున్నారు. ఈ విషయంపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, స్థానిక టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డిలు స్పందించి పిల్లలకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

# ప్రతి విద్యార్థినికి రెండురోజులు సెలవు ఇవ్వాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్వవిద్యాలయంలో ప్రతి విద్యార్థిని, మహిళా ఉద్యోగులకు రుతుశ్రావం సమయంలో రెండు రోజులు సెలవు ఇస్తూ ఉచితంగా న్యాప్కిన్స్ అందజేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సుస్మిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ చాన్సలర్ ఆచార్య అప్పారావుకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుస్రావం సమయంలో మహిళలు చాలా ఇబ్బందులు పడతారని, కాలేజీకి రాలేరని పేద విద్యార్తినిలకు నాప్కిన్స్ కొనడానికి డబ్బులు లేక సతమతమవుతున్నారని తెలియజేశారు. కళాశాలలో సరైన టాయిలెట్లు, వాష్ రూములు లేవని, ఉమెన్స్ హాస్టల్సో స్టడీ హాళ్లు సరిగ్గా నిర్వహించట్లేదని వాపోయారు. వైస్ ఛాన్సర్ అప్పారావు స్పందిస్తూ బడ్జెట్ చూసుకొని మహిళలందరికీ నాప్కిన్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రుతు స్రావం సమయంలో సెలవులు మంజూరు చేస్తామని హాస్టల్స్ లో వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు వినోద్ నరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, కుమార్ నాయకులు వీరేశ్, అబ్బాస్, సుధీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కోడూరు పుట్టినరోజు వేడుకలు

**- పేదలకు అన్నదానంతో పాటు రోగులకు పండ్లు పంపిణీ**
**- జీవకోన మసీదులో సహపంక్తి ప్రార్థనలు భోజనాలు**
**- ఎన్డీఏ కూటమి నేతలు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పుట్టినరోజు వేడుకలు నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి లక్ష్మీపురంలోని వారి నివాసంలో జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసి టపాకాయలు పేల్చి గజమాలలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రుయా ఆస్పత్రి వద్ద తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, సతీష్ ఆధ్వర్యంలో రోగులకు పేదలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పంచిపెట్టారు. అనంతరం హిందుస్థాని రఫీ హిందుస్థాని ఆధ్వర్యంలో జీవకోనలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు, సర్వమత ప్రార్థనలు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ వద్ద శ్రీసుదర్శన ఆదర్శ ఆటో స్టాండ్ అధ్యక్షుడు ఐఎస్ ఖాజా ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ పేరుతో ఖడ్గాన్ని తయారుచేసి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం బహుకరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు బజార్ వద్ద టిడిపి నాయకులు ధన శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పదవ వార్డు టిడిపి నాయకురాలు కొర్లగుంట భారతీయ విద్యా నికేతన్ కరస్పాండెంట్ సుగుణమ్మ, విజయశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. తిరుమల వంశి ఆధ్వర్యంలో లక్ష్మీపురంలోని వారి నివాసంలో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పేరు అక్షరాలతో పది కేకులు తయారుచేసి పేదలకు పంచిపెట్టారు. శ్రీవారి చిత్రపటాలను అందజేసి గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమల నగర్ లో ప్రహ్లాద ఆధ్వర్యంలో, లక్ష్మీపురం కూడలిలో మూడవ వార్డు టిడిపి నాయకులు నంద గోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. ఎలైట్ ఆసుపత్రిలో సిబ్బంది కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పాటకం వెంకటేష్, కరాటే చంద్ర, వంశీ రాయల్, మహబూబ్ బాషా, గుట్ట నాగరాజ రాయల్, రాజేష్, సత్యవతి, అశోక్ పాల్గొన్నారు.





# ఎన్డీయే కూటమి పాలనలో గ్రామ గ్రామాన సీసీ రోడ్ల నిర్మాణాలు

**- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామగ్రామాన సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య తెలిపారు. ఎన్డీయే కూటమి కొలువైన 4నెలలలో నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ఆదేశాలతో పుత్తూరు రూరల్ మండలంలోని గ్రామగ్రామాన సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజి కాల్వాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పుత్తూరు మండలంలోని పరమేశ్వరమంగళం గ్రామపంచాయతీ కైలాసపురం కనంమిట్ట గ్రామంలో 2.80లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు. నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం.జయశేఖర్ తెలుగుదేశం నాయకులు మోహన్ రాజు, సుధాకర్ నాయుడు, క్రిష్ణకుమార్, చలపతి స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నగర పరిధిలోని 11 కె.వి పరిధిలో లైన్లో మరమ్మత్తులు నిమిత్తం శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ టౌన్ ఆపరేషన్ డివిజన్ కార్య నిర్వహణ అధికారి విన్నకోటి చంద్రశేఖర రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ రోడ్డు, జీవన్ మాడా వీధి, జి కార్ స్ట్రీట్, చిన్న బజారు వీధి, ప్రకాశం రోడ్డు, ఎంసీఆర్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ రోడ్డు, హరిద్వార కాలనీ, పోస్టల్ కాలనీ, గరుడాద్రి నగర్, కృష్ణ తేజ, తెలుగు నగర్, సిపిఆర్ అపార్ట్మెంట్, కళాంజలి షోరూం, మధురానగర్, తులా ఆఫీస్ రోడ్డు, వివేకానంద నగర్ ప్రకాశం పార్కు ప్రాంతాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. పై ప్రాంతాలలో 11 కె.వి లైన్లు, ఎల్టి లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు ట్రీ కటింగ్ లు విద్యుత్ లైన్లుకు ఆటంకాలు కలిగిన చెట్లను తొలగిస్తున్నామని, వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయని గమనించి సహకరించాలని కోరారు.